
నవతెలంగాణ

1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

సోమవారం 13 మార్చి 2023







కళ్ళు మస్తుగుంది : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల

కళ్ళు మస్తు రుచి ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గౌడ కులస్తుల కోరిక మేరకు ఆకుపట్టి కళ్ళు తాగి బహు బావుగా మస్తుగా ఉందని అన్నారు. ఒక తాటి చెట్టుకు ఎర్రబెల్లి పేరు పెట్టుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మహా గొప్ప యోధుడని కులమత తేడా లేకుండా పోరాటాలు చేశాడని గౌడ కులస్తులంతా ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన పేరు ప్రతిష్టలను ఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగపురి రాజలింగం డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి దళిత రత్న యాకయ్య ఎంపీపీ జ్యోతి జడ్పిటిసి సత్యమ్మ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ఎంపీటీసీ విజయలక్ష్మి స్థానిక సర్పంచ్ మధుసూదన్ గౌడ సంఘం సభ్యులు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పనులు భూమి పూజ



మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి సూర్యాపేట జిల్లా జలాల్పురం ఎక్స్ రోడ్ వరకు కోటి రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టే రోడ్డు పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపిటీసీలు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పెద్ద పెద్ద రైస్ మిల్లులు శుభపరిణామం

నవతెలంగాణ-దేవరుప్పుల



ఒకప్పుడు ఆంధ్రాలో ఎటుచూసినా పంట పొలాలు,ఎక్కువ ధాన్యం పండేదని ఇప్పుడు తెలంగాణలో సైతం ఎటు చూసినా పొలాలే కనబడడం పంట ఉత్పత్తి పెరగడం గ్రామాల్లో పెద్దపెద్ద రైస్ మిల్లులు ఏర్పడడం శుభపరిణా మామని ఈ ఘనత కేసిఆర్‌దే అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలకేంద్రంలోని బండ కొత్తపల్లిరోడ్ ప్రక్కన ఉప్పుల నాగయ్య కూమారులు వెంకన్న సాగర్ నూతనంగా నిర్మించిన మల్లికార్జున రైస్ మిల్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్,ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశ్,జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి,బిఆర్ఎస్ శ్రేణులు,తదితరులు.



ఇందిరమ్మ పథకాలు రావాలంటే కాంగ్రెస్ పాలన రావాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

ఇందిరమ్మ ఇడ్లు రావాలన్నా, ప్రజా సంక్షేమం కావాలన్నా కాంగ్రెస్ పాలన రావాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సీతక్క మాట్లాడారు. తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండ కట్టడం కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర స్ఫూర్తిగా రేవంత్ రెడ్డి హత్ సే హత్ యాత్రకు మద్దతుగా కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ జాతర నుండి గడప గడపకు కాంగ్రెస్ ఇంటింటికీ సీతక్క కార్యక్రమం చుట్టబోతున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో ప్రతి మండలం లో రెండు రోజులు ఇట్లా ప్రతి రోజు అన్ని గ్రామాలు పూర్తి చేస్తాం అని కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని పండుగలా చూశారని తెలిపారు. ఉప్రస్తుతం పనికిరాని ఆంక్షలతో రైతులపై బీఆర్ఎస్ భారం మోపుతోందని పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అన్నారు. లక్షల ఇందిరమ్మ ఇళ్లు, వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేశామని, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం తెచ్చామని, ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ చేపట్టే కార్యక్రమాలపై మేనఫోస్టో వివరించారు. ఈ నెల 17 న చేపట్టే గడప గడపకు కాంగ్రెస్ ఇంటింటికీ సీతక్క కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి, టిపిసిసి సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాం రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ అయుబ్ ఖాన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొమురం ధన లక్ష్మి, జడ్పీటీసీ నామ కరం చంద్ గాంధీ,ఎంపీపీ విజయ రూపు సింగ్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మగౌరవ సదస్సుకు తెలంగాణ ఉద్యమ కారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆత్మగౌరవ సదస్సు కు మండలంలోని తెలంగాణ ఉద్యమ కారులు ముడితనపెల్లి ప్రభాకర్, పోలోజు సత్యనారాయణ, బోయిని రాజయ్య, కోంఢ్ర సారయ్య, చొప్పరి రాజు, షేక్ చాంద్ గట్టయ్య, గడ్డం సమ్మక్క లు తరలి వెళ్లడం జరిగింది. అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలని అనేక ఉద్యమాలు చేసి అనేక కేసులు, బైండోవర్లను ఎదర్కోని ఉద్యమించిన ఉద్యమ కారులకు స్వరాష్ట్రంలో తీరని అన్యాయం జరిగింది. ఉద్యమంలో లేని వారికి పదవులు, అధికారం కట్టబెట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కుటుంబాలను పక్కన పెట్టి రోడ్డు పై రాస్తారోకో, ధర్నా, వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించి పోరాటం చేసిన ఉద్యమకారులకు మాత్రం అవమానాలే మిగిలాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమ కారులను గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అవకాశం ఇవ్వాలని, జార?ండ్ తరహాలో పది వేల ఫించన్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ.. త్రుటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని లింగాల గ్రామపంచాయతీ పరిధిలో గల బోటి లింగాల రోడ్ లో ఊకే చిన్న గాదయ్య ఇంటి వద్ద ఉన్న విద్యుత్ స్తంభాన్ని శనివారం రాత్రి లారీ ఢీ కొట్టింది. అయితే విద్యుత్ స్తంభం, విద్యుత్ వైర్లు తెగి కింద పడింది. ఈఘటనలో ప్రాన నష్టం జరగ కపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లారీ స్తంభాన్ని ఢీ కొట్టి ఆగకుండానే వెళ్ళిపోయింది. గుండాల పోలీస్ స్టేషన్‌కు స్థానికులు ఫోన్ చేయగా పోలీసులు అప్రమత్తమై లారీని పట్టు కున్నారు. విద్యుత్ శాఖ సిబ్బందికి స్థానికులు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకుని విద్యుత్ నిలిపివేశారు. ఆదివారం విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకొని కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరించారు. పస్రా నుండి వయా కొడిశెల, లింగాల మీదుగా గుండాల టూ ఖమ్మం కు లారీలు జీవులు, కారులు, ప్రైవేట్ వాహనాలు విచ్చలవిడిగా ప్రయాణిస్తున్నాయి. లింగాల రోడ్డుకు ప్రమాద హెచ్చరికలు లాంటివి ఏవీ లేవు. గతంలో యాక్సిడెంట్ లో చాలామంది మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేడే కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సుప్రసిద్ధ, పురాతన, చారిత్రక శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి నేడు కొలువుదీరనున్నది. మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ నేత, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకు అత్యంత సన్నిహితులుగా పేరున్న అంబటిపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాసరావు దేవస్థానం చైర్మన్గా నేడు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత ధర్మకర్తలుగా కలికోట దేవేందర్ (మహాదేవపూర్), అడప సమ్మయ్య (కాలేశ్వరం), కుంభం పద్మ (మహాదేవపూర్), సిద్ధాంతి భాను ప్రకాష్(మహాదేవపూర్), మెండు



వెంకటస్వామి((మహాముత్తారం), బండి రాజయ్య (మలహర్), ఆరెల్లి సత్యనారాయణ (గోదావరిఖని), అనంతుల రమేష్ బాబు (కాటారం), కామిడి రామ్ రెడ్డి (కాలేశ్వరం),దేవడా శ్యాంసుందర్ (చెన్నూరు), డి. ప్రశాంత్ రెడ్డి (భూపాలపల్లి), శిల్ప రాజయ్య (భూపాలపల్లి), కోరిపల్లి దేవేందర్ రెడ్డి (నిర్మల్) గారలు కాలేశ్వరం ముక్తేశ్వర దేవుని సన్నిధిలో మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ అధినాయకుడు, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షనుల సమక్షంలో ధర్మకర్తలుగా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అంబటిపల్లి నుండి రెండో ప్రముఖుడిగా లింగంపల్లి శ్రీనివాసరావు చైర్మన్ పదవి పొందడం విశేషం.

ఏర్పాట్లను పరిశీలించిన శ్రీనివాసరావు

కాళేశ్వరం దేవస్థాన చైర్మన్ మరియు పాలక మండలి డైరెక్టర్లు 13న ఉదయం 11.00గంటలకు పదవీ ప్రమాణ స్వీకారం చేసి నూతనంగా బాధ్యతలు స్వీకరించనుండగా ఏర్పాట్లను స్వయంగా లింగంపల్లి శ్రీనివాస్ పరిశీలించారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆశీర్వాదంతో,జయశంకర్ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ సమక్షంలో జరుగు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట్ల వెంకటేష్ నేత తో పాటు,పార్టీ పెద్దలు రానున్నారని దేవస్థాన చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు తెలిపారు.

ఘనంగా భూపాలపల్లి రన్-2 ఎడిషన్...







నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలు ఆరోగ్యపరంగా అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో బీఆర్ఎస్ జిలా అధ్యక్షురాలు వరంగల్ రూరల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి నేతత్వంలో జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో భూపాలపల్లి రన్ ఎడిషన్ 2 కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా 21 కే ,10కె, 5కే రన్ లను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డిలతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గఅభివద్ధి కార్యక్రమాలే కాకుండా ఆరోగ్య విషయంలో కూడా అందరిని అప్రమత్తం చేయడానికే ఈ 2కె రన్ ను నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతోపాటు, సింగరేణి ,జెన్ కో ఉద్యోగులు కార్యకర్తలు యువతి యువకులు వయసుతో సంబంధం లేకుండా అధిక సంఖ్యలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడతామని వివరించారు.

మానసికల్లాసానికి క్రీడలు : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని ప్రతీ మనిషి వయసుతో సంభందం లేకుండా ప్రతిరోజు ఉదయం పరుగెత్తితే రోజంతా ఉత్సాహంగా ఉంటారని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవెష్ మిశ్రా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మారథాన్ 2కె రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మార థన్ 2లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు.

జీఎంఆర్ఎం ట్రస్ట్ సేవలు అభినందనీయం : జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి

జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే భూపాలపల్లి రన్ 2 ఎడిషన్ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమని ఈ రన్ లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని జిల్లా ఎస్పీ జే సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రన్ టు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి పాల్గొని 5కె రన్ లో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు.

పండగను తలపించేలా పరుగుల పోటీలు నిర్వహిస్తాం : జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

గత సంవత్సరం కూడా ఇదేవిధంగా రన్ భూపాలపల్లి వన్ ప్రారంభించడం జరిగిందని అదేవిధంగా ఈ సంవత్సరం పండగ వాతావరణం లాగా భూపాలపల్లి రన్ టు ఎడిషన్ నిర్వహించడం జరుగుతుందని వరంగల్ జెడ్పి చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. భూపాలపల్లి రన్ టు కార్యక్రమంలో పాల్గొని 21కె పరుగుపందాన్ని నిర్దయిత టైంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రతి సంవత్సరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

21.1కే కిలోమీటర్ల పరుగులు విజయవంతంగా పూర్తి చేసిన గండ్ర జ్యోతి...

జిల్లా కేంద్రంలో జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూపాలపల్లి రన్ ఎడిషన్ -2 కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు వరంగల్ రూరల్ జిల్లా జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి మూడు విభాగాలుగా 21కే, 10కే, 5కే పరుగుల పోటీలో 21.1కే పందెంలో ఎంతో చురుగ్గా పాల్గొని దిగ్విజయంగా నిర్దీత సమయానికి ముందే విజయవంతంగా పూర్తి చేసింది.గండ్ర జ్యోతి పట్టుదలపై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు.

విజేతలకు బహుమతులు ...

ఈ రన్2 కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొదటి, ద్వితీయ, తతీయ బహుమతులను ఎమ్మెల్యే గండ్ర దంపతులు, జిల్లా కలెక్టర్ భవేష్, జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పిఎస్ దివాకర, జిఎంఆర్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతమ్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా యువజన క్రీడల అధికారి బుర్ర సునీత, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సామ్యూల్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు,వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ కమిషనర్ అవినాష్, కౌన్సిలర్లు శిరూప అనిల్, ముంజాల రవీందర్, జక్కం రవికుమార్ ,నూనె రాజు, మురళి, సమ్మయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, బి ఆర్ఎస్ జిల్లా నాయకులు పైడిపల్లి రమేష్, రఘుపతిరావు, విద్యాసాగర్ రెడ్డి ,సాంబమూర్తి లతోపాటు వయసుతో సంబంధం లేకుండా సుమారు 1000 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఊపిరి ఉన్నంతవరకు మహిళల ఆత్మగౌరవం కోసం కృషి చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

నా ఊపిరి ఉన్నంతవరకు మహిళల ఆత్మగౌరవం కోసం కషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని జానకిపురం గ్రామంలో ఇటీవల ఆ గ్రామ సర్పంచ్ కుర్సపల్లి నవ్య ప్రవీణ్ చేసిన వాఖ్యాలకు,వస్తున్న కథనాలకు, ఆదివారం ఆ గ్రామంలో పత్రిక సమావేశాన్ని నిర్వహించి ఇరువురు మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవ్య ప్రవీణ్ మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్య ప్రవర్తన చేసిన ఎంతటి వ్యక్తులైన వదిలేది లేదని వారి పైన ఎప్పుడైనా తగిన రీతిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేయడం చర్చగా మారింది. సమాజంలో ఏక్కడ మహిళలకు అన్యాయం జరిగినా ఊరుకునేది లేదని మండిపడ్డారు. మా గ్రామ అభివద్ధి కోసం కుంటూ పడేటట్లు చేసిన నాయకులను, నాయకురాళ్లను ఎన్నటికీ వదిలేది లేదని, ఇప్పుడు కాకపోయినా ఎప్పటికైనా తగిన రీతిలో సమాధానం చెప్పవలసి వస్తుందని బాహటంగా ఆరోపించారు. ఇప్పటివరకు గ్రామంలో 95 లక్షల రూపాయలతో అభివృద్ధి మాత్రమే చేయడం జరిగిందని దానికి ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత తనపై ఉందన్నారు. ఈ సమావేశం వేదికగా మిగిలిన ఎనిమిది నెలల్లో చేసే పనుల గురించి ఎమ్మెల్యే బాహాటంగా చెప్పవలసిందిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య స్పందిస్తూ ఇప్పటివరకు జరిగిన పరిణామాలకు చింతిస్తున్నట్లు తెలిపారు. తాను ఏ గ్రామం పట్ల వివక్షత చూపలేదని వివరించారు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన పరిణామాలకు ఈరోజు ఈ రకంగా వేదిక కావడం చాలా దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వపరంగా గ్రామాలు సర్వతో ముఖాభివద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో వివిధ రాజకీయ పరిణామాల దృష్ట్యా ఈడీఎస్ నిధులు రాకపోవడం, మన ఊరు మన బడి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. నాకు కుటుంబ రిత్యా నలుగురు అక్కచెల్లెళ్లు నియోజకవర్గంలో మహిళల ఆత్మగౌరవం కోసం వారి అస్తిత్వం కోసం, వారిలో ఆత్మస్థైర్యం నింపడానికి తప్పకుండా వారికి 24 గంటలు అందుబాటులో ఉండి పనిచేశానని చెప్పారు. నా ఒంట్లో చివరి రక్త బొట్టు, ఊపిరి ఉన్నంతవరకు మహిళల ఆత్మగౌరవం కోసం పనిచేస్తానని అన్నారు. నేను చేసే పనులలో వారిని ఎక్కడ నైనా వారికి వ్యతిరేకంగా వారి మానసిక స్థితికి, శోభకు గురి చేస్తే, తప్పకుండా తప్పును తప్పుగా ఒప్పుకోవడం ఉంటుందని స్పష్టం చేశారు. అధిష్టానం నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులతో తక్షణమే రూ.25 లక్షలు విడుదల చేస్తున్నానని తెలిపారు. ఈ గ్రామాన్ని ఆదర్శవంత గ్రామముగా తీర్చిదిద్దడానికి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు వార్డ్ నెంబర్లు ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రారంభమైన ఫాతిమా ఉత్సవాలు

నవతెలంగాణ-కాజీపేట

పట్టణంలోని ఫాతిమానగర్ లో ఆదివారం ఫాతిమామాత మహోత్సవాలు కథోలిక మేత్రసనం పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల దివ్యబలి పూజ సమర్పించి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ గత 71 ఏళ్లుగా ఫాతిమా మాత ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. శాంతియుత జీవనం కోసం ప్రతి ఒక్కరు క్రీస్తుమార్గం అనుసరించాలని కోరారు. కోరిన కోరికలు తీర్చే ఫాతిమా మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉంటాయన్నారు. యువత సన్మార్గంలో ముందుకెళ్లాలన్నారు, ఉత్సవాలలో భాగంగా స్వస్థత ప్రార్ధనలను నిర్వహించారు.

ఫాతిమా మాత ఊరేగింపు....

చెన్నైకు చెందిన కళాకారులతో తయారు చేయించిన 30 ఫీట్లు గల ప్రత్యేక రధంపై ఫాతిమా మాత విగ్రహాన్ని ఉంచి ఫాతిమా నగర్ పురవీధుల మీదుగా ఊరేగించారు. ఈ ప్రత్యేక రధంను బిషప్ ఉడుముల బాల ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. గురువులు, సిస్టర్లు, భక్తులు అధిక సంఖ్యలో రథం వెంటరాగ ఫాతిమామాతను పుర వీధుల మీదుగా రథంపై ఊరేగించి క్యాతడల్ చర్చిలోకి తీసుకవెళ్ళారు. క్యాతడల్ చర్చి ఆవరణలో ఉన్న ఫాతిమామాత గుహ ఎదుట కోవ్వోత్తులు వెలిగించి మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. క్యాథడల్ చర్చి విచారణ ఆధ్వర్యంలో రాత్రి జరిగిన భక్తి గీతాలాపాన ఆధ్యాత్మిక సుగాంధలు అందించింది. వివిధ ప్రాంతాల నుంచి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు వసతి సౌకర్యాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు కాసు మర్రెడ్డి, కర్నూలు నేత్రసానం ఫాదర్ జోజి రెడ్డి, లోడి సంస్థ డైరెక్టర్ ఫాదర్ విజయపాల్ రెడ్డి, ఫాదర్ అను కిరణ్, అంతోని, చర్చి కౌన్సిల్ ప్రెసిడెంట్ బొక్క దయాసాగర్, సభ్యులు మత్యాస్ రెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





అగ్నికి ఆహుతి అవుతున్న ఏజెన్సీ అడవులు

పట్టించుకోని అటవీశాఖ అధికారులు

నవతెలంగాణ - తాడ్వాయి

తాడ్వాయి ఏజెన్సీలో ఎక్కడో చిన్నగా లేచిన నిప్పు రవ్వ ఎండిన ఆకులు అంటుకుని అడవులు పూర్తిగా కాలిపోతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం 163వ జాతీయ రహదారి, కొండపర్తి ప్రధాన రహదారి వెంట, తాడ్వాయి టూ కాటాపూర్ అడవి ప్రాంతం లో ఆదివారం అడవులు కాలీ బుగ్గి అయిపోతున్నాయి. ఇంకా అడవులు కాలుతూనే ఉన్నాయి. పట్టించుకునే నాధుడే కరవయ్యాడు. అటవీ శాఖ అధికారులు ఏం చేస్తున్నట్లు అని ప్రజలు,



వన ప్రేమికులు అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం నీడలో ఉన్న అడవి శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

అటవీ భూములు అన్యాక్రాంతం!

అటవీ భూముల్లో చెట్లను జేసీబీలతో నరికేసిన కబ్జాదారులు

మామూళ్ల మత్తులో అటవీ అధికారులు!

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం బీరెల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల బీరెల్లి- కామారం పరిధిలో 'అంకంపల్లి మంకిడి నరసయ్య కుంటకు అపోజిట్ లో ఉన్న రాంపూర్ బీట్ పరిధిలో జామాయిల్ ప్లాంటేషన్, దాని ప్రక్కన ఉన్న అటవీ ప్రాంతం కబ్జాదారుల గొడ్డలి వేటుకు కనుమరుగవుతున్నా అటవీ శాఖ కళ్లకు కానరావడంలేదు. కోట్లాది రూపాయల భూములు అన్యాక్రాంతమవుతున్నా ప్రేక్షపాత్రకే పరిమితమవుతోంది. తాడ్వాయి అటవీ ప్రాంతంలో అటవీ శాఖ పనిచేస్తుందా.. అన్న అనుమానాలకు తావిస్తోంది. పోడు భూములుగా చూపి అటవీ భూములను ఆక్రమించేందుకు కబ్జాదారులు సుమారు 15 నుండి 20 ఎకరాలకు పైగా అటవీ స్థలాన్ని ఆక్రమించేశారు. దామరవాయి గ్రామాల పరిధిలో కూడా ఎకరాలకు, ఎకరాలు ఈ భూములు అన్యాక్రాంతం అయింది. ఈ ప్రాంతంలో విలువైన అటవీ సంపద కూడా ఉన్నట్టు ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికే వందల ఎకరాలు కబ్జాకు గురి కాగా తాజాగా రాజకీయ పార్టీల నాయకుల అండ అటవీ భూములను ఆక్రమించడంతో ఆ సంపద తరగిపోతోంది. బీరెల్లి- కామారం అటవీ ప్రాంతంలో రాంపూర్ బీట్ పరిధిలో సుమారు 20 ఎకరాలలో ఉన్న చెట్లను వారం రోజుల క్రితం జేసీబీలతో తొలిచేశారు. ఈ విషయం స్థానిక అటవీ శాఖ అధికారులకు తెలిసిన, పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అటవీ శాఖ అధికారులకు ముడుపులు అందుతున్నట్టు, ఆ కారణంతోనే అటీవీ భూములు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అవినీతికి, లంచగొండితనానికి పాల్పడిన అటవీశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, అన్యాక్రాంతం అవుతున్న అటవీ సందను కాపాడాలని కోరుతున్నారు.

అక్రమంగా సింగరేణి ఓసి త్రీ మట్టి తరలింపు



మట్టి తరలిస్తున్న టిప్పర్ బోల్తా

ములుగు జిల్లాకు మట్టిని తరలిస్తున్న వైనం

నవతెలంగాణ-గణపురం



సింగరేణి ఓసి త్రీ మట్టిని ములుగు జిల్లాకు అక్రమంగా తరలిస్తున్నారు. భారీగా టిప్పర్లు పెట్టుకొని తరలిస్తుండగా వెళ్లపల్లి . అప్పయ్య పల్లి. మధ్యలో ఉన్న మోరంచ వాగు సమీపంలో ఆదివారం టిప్పర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు పాక్షికంగా దెబ్బలు తగినట్లు అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. తెలిసిన వివరాల ప్రకారం ఆదివారం సెలవు దినం కావడంతో గుట్టు చప్పుడు కాకుండా సింగరేణి అధికారులు. సెక్యూరిటీ సిబ్బంది. ఒక కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదుర్చుకొని ఈ తతంగాన్ని నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. మట్టిని గణపురం వీధి నుండి తరలిస్తే ఎవరైనా చూస్తారనే ఉద్దేశంతో వెలుతుర్ల పల్లె క్రాస్. నుండి అప్పయ్యపల్లి మీదుగా నగరంపల్లి కొండపల్లి గ్రామాల మధ్యలో ఉన్న ఓసి త్రీ మట్టిని గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ఓసి త్రీ మట్టి నాణ్యత గల మట్టి కావడంతో మంచి డిమాండ్ ఉన్నట్లు తెలుస్తుంది. ఓసి త్రీ మట్టి బయటికి వెళ్లాలంటే పర్మిషన్ ఇవ్వని అధికారులు ములుగు జిల్లాకు తరలించేందుకు ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రజలు కోరుతున్నారు. గణపురం మండలంలో సింగరేణి ఓసి త్రీ ఏర్పడింది. మండల ప్రజలకు మట్టి అవసరం నిమిత్తం కావాలని దరఖాస్తులు చేసుకున్న పర్మిషన్ ఇవ్వని అధికారులు భారీ టిప్పర్లకు ఎలా పరిమిషన్ ఇస్తారని ప్రజలు సింగరేణి అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా సింగరేణి అధికారులు మట్టిని తరలించడంపై తీవ్ర విమర్శలు అవుతున్నాయి .


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


ఆలయానికి ముక్కెర తిరుపతిరెడ్డి విరాళం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని మాన్సాన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గా మాత ఆలయానికి బిజెపి రాష్ట్ర నాయకులు, సామాజిక సేవాకర్త ముక్కెర తిరుపతి రెడ్డి రూ.20,000 విరాళంగా ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి , గ్రామ సర్పంచ్ పంజాల తార, శ్రీధర్ గౌడ్ , అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ , జిల్లా కార్యవర్గ సభ్యులు గీసా సందీప్, బూత్ అధ్యక్షులు మ్యాకల రమేష్, బాలకిషన్, సంతోష్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాల విద్యార్థులకు జిల్లాస్థాయి అవార్డు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్ విద్యార్థులు గణిత శాస్త్రం విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి, రెండవ బహుమతి అందుకున్నట్లు ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. గణిత శాస్త్రంలో ఆదివారం జిల్లాస్థాయి పోటీలు వరంగల్‌లో జరగగా పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న దినేష్ మొదటి బహుమతి, ఐదవ తరగతి చదువుతున్న ఎ.మన్విత్ చందర్ 2వ బహుమతి అందుకున్నారు. విజేతలకు సహక రించిన కరస్పాండెంట్ భానుచందర్, డైరెక్టర్ రవి, ఇతర సిబ్బంది అభినందించారు.



తెల్లటి వర్ణంలో మెరిసిపోతున్న సీసీ రోడ్లు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రంగాపురం గ్రామంలో ఇటీవల పోసిన సీసీ రోడ్లు తెల్లటి వర్ణంలో మెరిసిపోతున్నాయి. ఆదివారం నవ తెలంగాణ రహదారులను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడింది. జడ్పిటిసి తుమ్మల హరిబాబు ఆధ్వర్యంలో సుమారు 300 మీటర్ల వరకు ఎంన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రహదారులను నిర్మించారు. రహదారి నిర్మాణం మొదలుకొని నేటి వరకు నీటిని పట్టలేదని ఎలాంటి క్యూరింగ్ లేకపోవడం వల్ల రహదారులు తెల్లగా మెరిసిపోతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. అక్కడక్కడ నెర్రికలు కొట్టి దర్శనమిస్తున్నాయని వాపోయారు. నేటి వరకు ఏ ఒక్క ప్రభుత్వ అధికారి కూడా రోడ్లను పరిశీలించలేదని గ్రామస్తుల తెలుపుతున్నారు. స్థానిక ఇసుక సిమెంటుకు బదులుగా రెడ్మిక్స్ వాడడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని గ్రామస్తులు అంటున్నారు. రెడీమిక్స్ పోసిన ప్రతి చోట ఇదే ప్రాబ్లం ఎదురవుతోందని ప్రధానంగా వాటర్ క్యూరింగ్ లేకపోవడం మరింత సమస్యగా మారిందని వాటర్ క్యూరింగ్ చేయకపోవడం వల్లే పగుళ్లు వస్తున్నాయని అంటున్నారు. మండల వ్యాప్తంగా సుమారు రూ.3కోట్ల20లక్షలతో సీసీ రహదారుల నిర్మాణం కొనసాగుతోంది. ఎక్కడ చూసినా రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. వెంటనే క్వాలిటీ కంట్రోల్ ఉన్నత అధికారులు రహదారులను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, లేదంటే రహదారులు అక్కరకు రాకపోగా పగుళ్ల ద్వారా ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని అంటున్నారు.




కిక్కిరిసన హరిహర క్షేత్రం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో పరాశక్తి ట్రస్ట్ డాక్టర్ పిఎంకె గాంధీ ఆధ్వర్యంలో ఆదివారం హరిహర క్షేత్రం హరిహర నామంతో మార్మోగిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనంతో హరి హర క్షేత్రం కిక్కిరిసిపోయింద. తెల్లవారుజాము నుండి హరిహర తదితరాది విగ్రహావిష్కరణ ధ్వజస్తంభారోహణలను ఘనంగా ఆవిష్కరించారు. పదివేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బంధువులు చుట్టాల రాకతో వస్త్రాల విక్రయ దుకాణాలు సందడి చేశాయి. ఆలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే సీతక్క బీఆర్ఎస్ తరపున జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్, ఎంపీపీ శ్రీనివాసరెడ్డిలు హాజరై వీక్షించారు. గోవిందరావుపేట మండలమే కాకుండా సమీప మండలాల నుండి, హైదరాబాద్ నుండి వీఐపీలు వీవీఐపీలు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై భారీ విరాళాలు అందించి కార్యక్రమాన్ని జయప్రదంగా ముగించారు.

బండ సంజయ్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-దేవరుప్పుల

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశ్, సర్పంచ్ ఈదునూరి రమాదేవి నర్సింహారెడ్డి, ఎంపిటిసి తోటకూరి రేణుక కిష్టయ్య, జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మహిళ సంఘాల, బీఆర్ఎస్ మహిళా, యూత్,యువజన, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కష్ణమూర్తి గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు,కార్యకర్తలు మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, హత్సే హాథ్ జోడో యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీనే సరైన పోటీ అని,టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వారు గొల్లపల్లి గ్రామ వార్డు సభ్యులు తీగల సమ్మక్క వెంకన్న,కడారి అంజయ్య,దయ్యాల వెంకటేష్,కోనేటి వెంకన్న,జక్కి సత్తయ్య,కన్న ప్రసాద్,బట్ట కొండయ్య,బట్ట జానకి రాములు, బొండ్ల మారయ్య,వగ్రే అంజయ్య,తీగల కుమార స్వామి,తీగల భాస్కర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాకిర్, నాయకులు మేడ ఎల్లయ్య ఎల్లయ్య,మహ్మద్ షబ్బీర్,భువనగిరి యాకయ్య, పులివంపుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బారత రాజ్యాంగం గొప్పది

సమతా సైనిక్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొటారి శ్రీనివాస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

దేశ రాజధాని ఢిల్లీలో మార్చి 11,12 న జరిగిన భారత్ బచావో జాతీయ సదస్సు లో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కొరారి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని ప్రస్తుత పాలకులు ఖునీ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగం సార్వసత్తాక , సార్వభౌమ సామ్యవాద ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగమని తెలిపారు. పాలకులు కులం పేరుతో, మతం పేరుతో, పాసిజం పేరుతో ప్రజల్లో విద్వేషాలను నింపుతూ దేశాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. భారత రాజ్యాంగ స్ఫూర్తితో పాలన జరగాలని, రాజ్యాంగ రక్షణ కోసం, దేశాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలను చైతన్యం చేయడానికి భారత్ బచావో జాతీయ సదస్సు డాక్టర్ గోపీనాథ్, గాదె ఇన్నయ్యలకు అధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. దేశప్రజలంతా ఏకమై రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడుకోవాలని కోరారు.

మహిళా శక్తి.. మహోన్నత శక్తి : ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ - ములుగు




మహిళ ఆదిపరాశక్తి ,తాను అనుకుంటే ఎదైనా సాధించగల సత్తా ఉన్న వ్యక్తి, మహిళలకు సహనంతో పాటు ధృడ సంకల్పం ఉంటుందని ములుగు ఎమ్మెల్యే ధనసరి (అనసూయ) సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో సర్వర్ ట్రస్ట్, ఫౌండేషన్ చైర్మన్ తస్లీమా మహ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళల అభ్యున్నతి,చట్టాలపై అవగాహన,మహిళల సాధికరత,స్వయం సహాయక రంగాలపై అవగాహన కల్పించడం కోసం అమెరికాలో ఉండే కొంత మంది ఎన్నారైల సహకారంతో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తస్లీమా తెలిపారు. అతిధులచే జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సీతక్క హాజరై ప్రసంగించారు. సమాజంలో ప్రతి వంటింటి గహిణి మాత్రమే పదానికి తావులేకుండా సమాజంలో అందరు సమానమనే అనే విధంగా ప్రతి రంగంలోను రాణించాలన్నారు. సమాజంలో సామాజిక,ఆర్థిక,మానసిక ఒత్తిడిని అధిగమించి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది రచన రెడ్డి మాట్లాడుతూ కుటుంబ పోషణతోపాటు సమాజ అభ్యున్నతికి పాటు పడుతున్న మహిళలను గౌరవించుకోవాలని అన్నారు. రాణి రుద్రమదేవిని ఆదర్శంగా తీసుకుని నాయకత్వ లక్షణాలను అవలంబించుకోవాలని అన్నారు. ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన మాలవత్ పూర్ణ మాట్లాడుతూ ఆకాశంలో నిన్నటి మాట.. ఆకాశమే తమ వశం కావాలన్నది ఆధునిక మహిళ బాట అన్నారు. ఆ దశలో మహిళలు అన్ని సామాజిక రుగ్మతలు అధిరోహించాలని అన్నారు. అనంతరం మహిళ కానిస్టేబుల్స్‌ను శాలువా, మెమెంటోస్ అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి, సిడబ్ల్యుసి చైర్మన్ వసుధ,ప్రీతి దయాళ్, రమాదేవి, వలిబీయా, మహిళ సర్పంచులు, మహిళ సంఘాలు, మహిళలు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల మార్గంలోనే నడుస్తం

అంబేద్కర్ విగ్రహాలను ఊరూరా నెలకొల్పాలే

జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహాదేవపూర్



అణగారిన వర్గాల కోసం నాడు అనేక త్యాగాలు చేసిన బీఆర్ అంబేద్కర్, జ్యోతీరావుపూలే లాంటి మహనీయుల మార్గంలోనే నడుస్తామని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జీ,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మహదేవ్‌పూర్ మండలం ఎడపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహన్ని ఆదివారం భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు తన ఇంట్లో అంబేద్కర్ సుప్రబాతమే ఉంటుందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు, ఎన్ని కష్టాలు వచ్చినా అంబేద్కర్ ఆశయాలను, పూలే చూపిన మార్గంలో పయనిస్తూ బహుజనులకు రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని అన్నారు. నాడు బ్రాహ్మణీయ వ్యవస్థ అంబేద్కర్‌ను ఒక్క కులానికే పరిమితం చేశారని, ఈనాటికి అనేక ప్రాంతాల్లో ఇదే ఆనవాయితీగా కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా వారికే రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లుగా చిత్రీకరించారని అన్నారు. అంబేద్కర్‌రాజ్యాంగం మూలంగానే ఈనాడు అనేక వర్గాలు పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు మహాదేవ్‌పూర్‌కు చెందిన ఏ ప్రజాప్రతినిధి అయినా కుర్చీలో కూర్చున్నారంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగఫలమేనని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. అయితే అంబేద్కర్ రిజర్వేషన్‌లలో ఎస్సీలకంటే బీసీలకే ఎక్కువగా ఉన్నాయని తెలుసుకోవాలని, ఈ విషయంపై ప్రతి ఒ క్కరిని మేల్కొల్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంబేద్కర్ విగ్రహాలను ఊరూరా నెలకొల్పాలని, పండుగ వాతావరణంలో విగ్రహ ఆవిష్కరణలు ఉండాలన్నారు. తన తల్లి, తండ్రి విగ్రహాలు ఎక్కడైనా పెడితే వ్యతిరేకించాలే కానీ అంబేద్కర్, పూలే, కొమురంభీంలాంటి విగ్రహాలను ఆవిష్కరిస్తే సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఎడపల్లి గ్రామస్తులంతా కలిసి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసుకోవడం చరిత్రలోనిలుస్తుందని అన్నారు. విగ్రహదాత చేకుర్తి శంకరయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయ్ జెడ్పిటిసి గుడాల అరుణ, అన్నారం ఎంపీటీసీ ఎమ్మార్పీఎస్ నాయకులు మంచినీళ్ల దుర్గయ్య, బ్యాంకు చైర్మన్ నల్లా తిరుపతిరెడ్డి, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్లు భాను ప్రకాష్, కుంభం పద్మ, ఎంపీటీసీ రేవల్లి మమత సర్పంచ్ కుమ్మరి చిన్న మల్లయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, అంబేద్కర్ విగ్ర కమిటీ వేము నూరి జక్కయ్య సభ్యులు, సర్పంచ్ శ్రీపతి బాపు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ మమత, ఆల్ ఇండియా నేతకాన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గోమాస రాష్ట్ర అధ్యక్షులు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

హాత్ సే హాత్ జోడోయాత్రను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జిఎస్ఆర్

నవతెలంగాణ-రేగొండ



ఈ నెల 15 నుండి భూపాలపల్లి జిల్లాలో జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని భూపాలపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల విస్తత సమావేశానికి ముఖ్యఅతిథిగా గండ్ర సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ జిల్లాలో జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రకు మండలములోని కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుటోజు కిష్టయ్య, మేకల బిక్షపతి, ఓం ప్రకాష్, భద్రయ్య, కోలేపాక సాంబయ్య రవికుమార్ రవీందర్ సదానందం, బొచ్చు సాంబయ్య, ప్రసంగి, కిరణ్ పటేల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు, కార్మికుల నడ్డి విరుస్తున్న బీజేపీ

తెలంగాణ రైతు సంఘం

జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గఢ్



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల, రైతుల, పేద మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తూ తీవ్ర అన్యాయం చేస్తుంది తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మండల ప్రజా సంఘాల సదస్సులో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అందరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ల సంపద విపరీతంగా పెరిగింది. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి, పేద ప్రజలపై మోయలేని భారం పడిందన్నారు. మోడీ ప్రజా ఓట్లతో గెలిచి కార్పోరేట్లకు జీతగాడిలా పనిచేస్తుండని అన్నారు. ఉపాధి హామీకి బడ్జెట్లో 29 వేల కోట్లు కోత పెట్టి, ఉపాధి హామీ నిర్వీర్యం చేస్తుందని తెలియజేశారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక, కర్షక, సంఘర్షణ ర్యాలీని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ, సిఐటియు, రైతు సంఘం, యాతం సమ్మయ్య, వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య, గుండెబోయిన రాజు, కాట సుధాకర్, ఎండి షబానా, సిద్ధం సోమన్న, ఆకుల సారంగం, మాజీ సర్పంచ్ ఉప్పునూతల మల్లయ్య, అధిక సంఖ్యలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగినా పట్టించుకోరా ?

నవతెలంగాణ- పాలకుర్తి



నిత్యం రద్దీగా ఉండే పాలకుర్తి జనగామ రహదారిపై గుంతలు పడి ప్రమాదాల బారిన వాహనదారులు పడడంతో ప్రమాదాలు జరిగిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడంలో విఫలమయ్యారు. మండలంలోని పాలకుర్తి తొర్రూరు గ్రామాల మధ్య నడి రోడ్డుపై పైపులైన్ లీకేజీ గుంతలు పడడంతో వాటిని మరమ్మత్తు చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నడి రోడ్డు పైనే గుంతలు ఉండటం ఇటీవలే కాలంలో ప్రమాదాలకు గురై పలువురు గాయపడినారు. రాత్రి వేళల్లో ప్రయాణదారులకు రోడ్లపై పడి ఉన్న గుంతలు యమపాశం గా మారాయి. వ్యవసాయ సాగు కోసం రైతులు వేసుకున్న పైపులైన్లు లీకేజీ రావడంతో రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. రోడ్డుపై పడిన గుంతలకు కొంతమంది వ్యక్తులు ప్రమాదాల నివారణ కోసం కంప చెట్లను హెచ్చరిక బోర్డులుగా ఏర్పాటు చేయడంతో వాహనదారులు భయం గుప్పెట్లో వాహనాలను నడుపుచున్నారు. డబుల్ రోడ్డు నిర్మాణ సమయంలో పైపులైన్లను పట్టిష్టంగా ఉన్నాయో లేదో అని చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు అంటి ముట్టనట్లుగా వ్యవహరించడంతో పైపులైన్ లీకేజీలతో నడిరోడ్లపైనే గుంతలు ఏర్పడుచున్నాయి. నడి రోడ్డుపై పడిన గుంతలను పూడ్చాల్సిన బాధ్యత ఆర్ అండ్ బి అధికారులపై ఉన్నప్పటికీ మరమ్మతు చర్యలు చేపట్టకపోవడం గమనహారం. నడి రోడ్డుపై పడిన గుంతలను పూడ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ -కొడకండ్ల

ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామోజీ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మహిళను చూడకుండా ఒక రాష్ట్ర అధ్యక్షుడు అనుచిత వాక్యాలు చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే కవితకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మిత్రుల ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

అకాల మరణం పొందిన మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక బాసటగా నిలిచి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారు. ఆదివారం మండల సమీపంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఓంకార్ ఇటీవల అకాల మరణం పొందాడు. మిత్రుని కుటుంబానికి ఎలాగైనా ఆర్థిక భరోసా కల్పించాలని లక్ష్యంతో వాట్సప్ గ్రూపును క్రియేట్ చేసి విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు రెండు లక్షల ఏడు వేల రూపాయలు సేకరించి మండలంలో మిత్రుని కుటుంబానికి ఆదుకున్న తోటి మిత్రుల సేవాగుణం భేరా అనిపించారు. ఈ మొత్తాన్ని ఓంకార్ కొడుకు పేరున డిపాజిట్ చేసి డిపాజిట్ బాండును కుటుంబానికి అందించనున్నట్లు తెలిపారు. ఓంకార్ కుమారుడు మండలంలోని పసర గ్రామంలో సెయింట్ మేరీస్ పాఠశాలలు విద్యాభ్యాసం చేస్తున్నాడు. ఈ పాఠశాల కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి విద్యార్థి చదువు బాధ్యతలను తానే భరిస్తానని భరోసా కల్పించారు. ఆ తరువాత కూడా కుటుంబ ఆర్థిక పరిస్థితులను పరిశీలించి పై చదువులకు కూడా సహకరిస్తానని అన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చిర్ర రాజేందర్ కొద్ది రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షి రాకేష్ ఆదేశాల మేరకు కాటారం మండలం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్ చిర్ర రాజేంద్ర పరామర్శించారు. రూ.3వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, చీర్ల బాబు రెడ్డి, అజ్మీర వేణు నాయక్, అజ్మీర దేవా నాయక్, భవాని, సతీష్, రాజ్‌కుమార్, సమ్మయ్య, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలయాన్ని కరీంనగర్ సీపీ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని కరీంనగర్ సీపి శ్రీ సుబ్బారాయుడు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. వారిని ప్రధాన రాజగోపురం ముందు నుండి అర్చక స్వాములు మర్యాదపూర్వక స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ కిరణ్‌కుమార్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్ రావు, మంచిర్యాల జిల్లా కోటపల్లి ఎస్ఐ వెంకటస్వామి పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్స్ నాకు సాగు లాభదాయకం

ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక

నవతెలంగాణ-దేవరుప్పుల

ఆయిల్ ఫామ్ సాగు ఎక్కువ లాభదాయకమని రైతులు మక్కువ చూపాలని ఉద్యానవన మండల ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక అన్నారు. మండలంలోని కడవెండి గ్రామంలో బాలశౌరెడ్డి రఫేల్ రెడ్డి,మోహన్ రెడ్డిల 20ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫీడ్ కార్పొరేషన్ ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటకు ఉన్న రాయితీలను వినియోగించుకొని తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఇవో సంతోష్, ఉపసర్పంచ్ కాశబొయిన నాగేష్, ఎంపిటిసి కవిత రత్నాకర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ ఎండి మజార్, వార్డు మెంబర్లు రాణి రఫేల్ రెడ్డి,మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు,బీఆర్ఎస్ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, తూమ్మ ప్రతాప్ రెడ్డి పోతీరెడ్డి అంజిరెడ్డి,కాషబోయిన మల్లేష్,భాస్కర్ అసనాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆర్థిక చేయూత

నవతెలంగాణ-దేవరుప్పుల

ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ భాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న పెద్దమడూరు గ్రామానికి చెందిన యువ నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ మానవత్వం చాటుతున్నాడు .అదే గ్రామానికి చెందిన సింగనబోయిన సోమనర్సయ్య అనారోగ్యంతో శనివారం మరణించగా ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మానవత్వంతో స్పందించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజశారు. ఆదివారం సోమనర్సయ్య మతదేహాన్ని గ్రామ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, గ్రామ అధ్యక్షుడు బండారి రాములు, పాలకేంద్రం చైర్మన్ పెండల సత్యనారాయణ,చంద్రగిరి సంపత్, మానుపాటి ఉపేందర్, సోమయ్య సంపత్, తదితరులు పాల్గొన్నారు.



దాతకు అభినందనీయం : ఎస్సై, సర్పంచ్

నవతెలంగాణ-బచ్చన్నపేట


ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతకు అభినందనీయమని ఎస్సై సృజనకుమార్, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో తమ తండ్రిగారైన జిల్లా నారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి పలు పనులపై వచ్చే గ్రామస్తులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలాగే దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛంద పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పెద్ద కుమారుడు జిల్లా హరికిషన్, వార్డు మెంబర్ గోలి బుచ్చిరాజు, భరత్, వెంకటేష్, కైసర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



సర్వే మజ్దూర్ పోస్టులకు రాత పరీక్ష

నవతెలంగాణ- కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్న 8 సర్వే మజ్దూర్ (అండర్ గ్రౌండ్) ఖాళీలకు గాను ఆదివారం స్థానిక యజమాన్యం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఎంవిటీసీ కార్యాలయంలో ఆదివారం రాత పరీక్ష నిర్వహించారు.186 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 131 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరై ప్రశ్నాపత్రాల సెట్ ను డ్రా తీశారు. ఈ కార్యక్రమాన్ని కమిటీ చైర్మన్ ఎస్ ఓ టు జియం వెంకటయ్య, అజ్మీర తుకారం డీజీఎం(పర్సనల్), రాజగోపాల్ ఏరియా సర్వే అధికారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శివకేశవరావు పర్సనల్ మేనేజర్, రామన్ వి పాఠక్ ఎం వి టి సి మేనేజర్, రవీందర్ మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇన్చార్జ్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



79 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు : ఎంపీపీ

నవతెలంగాణ-మహదేవపూర్

కల్యాణలక్ష్మి పథకంలో మహదేవపూర్ మండలంలో 79 మందికి చెక్కులు మంజూరు అయినట్లు ఎంపీపీ బి రాణీ బాయి రామారావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతనంగా పెండ్లి చేసుకున్న ఆడపిల్లలకు ఒక్కరికీ రు.ఒక లక్ష నూట పదహారు చొప్పున 79మందికి రు.79,09164 మంజూరు అయినట్లు పేర్కొన్నారు. మండలంలోని సూరారం, మహదేవపూర్, బ్రాహ్మణ పల్లి, బొమ్మపుర్, కాళేశ్వరం, అన్నారం, మేట్పల్లి, పలుగుల, పుస్కుపల్లి, ఎదపల్లి, మద్దులపల్లి, బెగులూరు, ఎలికేశ్వరం, యాన్కపల్లి తదితర గ్రామాల్లో ఇటీవల వివాహం చేసుకున్న ఆడబిడ్డల తల్లిదండ్రులకు చెక్కులు మంజూరు అయినట్లు పేర్కొన్నారు.

కేంద్రం మెడలు వంచుదాం : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-పాలకుర్తి

ఎస్సీ వర్గీకరణ బిల్లు సాధించుకునేందుకు కేంద్రం మెడలు వంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి పైసా రాజశేఖర్ స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల నాలుగున జనగామ జిల్లాలోని చిల్పూర్ దేవస్థానం నుండి ప్రారంభించిన పాద యాత్ర ఆదివారం పాలకుర్తికి చేరుకుంది. పాలకుర్తి, విసునూరు, చెన్నూరు గ్రామాల మీదుగా చేపట్టిన పాదయాత్రకు ఈ పాదయాత్రకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామితో కలిసి రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటం శాంతియుతంగా జరుగుతుందని తెలిపారు. వర్గీకరణ బిల్లును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాల్సి ఉండగా నిమ్మకు నీరెత్తకుండా వ్యవహరిస్తూ దళితులతో చెలగాటమాడుతుందని అన్నారు. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు చేపట్టకపోతే గ్రామాల్లో బిజెపిని బొంద పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఏప్రిల్ 4న హైదరాబాదులో ముగింపు సభ ఉంటుందని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నియోజకవర్గం ఇంచార్జి ఎడవెల్లి సోమశేఖర్ , జలగం నరేష్ నాయకులు పాల్గొన్నారు.

ఎంతవరకు సమంజసం : జెడ్పీటీసీ

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహం అందరం మధ్య పండుగ వాతావరణం లో జరపాలని, కానీ కొంతమంది అర్ధరాత్రిమాజీ స్పీకర్ శ్రీపాదరావు స్తూపంపై ప్రపంచం మేధావి అంబేద్కర్ విగ్రహాన్ని స్తూపం పై పెట్టడం ఎంతవరకు సమంజసం అని జెడ్పిటిసి గుడాల అరుణ అన్నారు. ఆదివారం మహదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాష్కరణ సభలో ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలుఏర్పాటు చేయడానికి తమ వంతు సాయం చేస్తామని పేర్కొన్నారు అన్నారం ఎంపీటీసీ, ఎంఆర్పిఎస్ నాయకులు మంచినీళ్ల దుర్గయ్య మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతి గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామాల గ్రామ కమిటీ నాయకులుఅంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు ప్రతి ఒక్కరుసహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు.

ఎన్ఎం ఎం ఎస్ స్కాలర్షిప్కు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని జడ్పీహెచ్ఎస్ మొట్లపల్లి పాఠశాలలో విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహా స్వామి తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరం ప్రభుత్వం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఎనిమిదో తరగతి చదువుతున్న రాయరాకుల వినయ్, పొడి శెట్టి అభిరామ్ ఎంపికయ్యాయరని తెలిపారు. సంవత్సరమునకు 12000 చొప్పున ఇంటర్ విద్య పూర్తయ్యే వరకు నాలుగు సంవత్సరాలు ఈ స్కాలర్షిప్ ను అందిస్తారని అన్నారు. ఇద్దరు విద్యార్థులను ఈ పరీక్షలో విజయం సాధించడానికి కృషి చేసిన గైడ్ ఉపాధ్యాయులు వీరయ్య, ఉమారాణితోపాటు ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను గ్రామస్తులు అభినందించారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన అర్చకులు

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉష దంపతుల వివాహ మహోత్సవాన్ని పురస్కరించి ఆదివారం మండల కేంద్రంలో గల సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అర్చకులు, తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మతో పాటు రేణికుంట శివకుమార్ కలిసారు. ఆలయ శేష వస్త్రాలతో పాటు ప్రసాదాన్ని అందజేసి మంత్రి ఎర్రబెల్లిని ఆశీర్వదించారు.

దేశమంతా బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి

నవతెలంగాణ - స్టేషన్ఘనపూర్

దేశమంతా బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, నియోజక వర్గంలో ఎమ్మెల్యే రాజయ్య ఐదోసారి ఎమ్మెల్యేగా జెండా ఎగరేయడం ఖాయమని బీఆర్ఎస్ కార్మిక విభాగం నియోజక వర్గ కో ఆర్డినేటర్ తాటికొండ రమేష్ ఆకాం క్షించారు. ఆదివారం వరంగల్ పీఠం ఫాతిమామాత పుణ్య క్షేత్రంలో రమేష్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి తెలుగుదేశం పార్టీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో మండల కోఆర్డినేటర్ మహ్మద్ నసుర్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు సోరుపాక రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ,విద్యార్థి విభాగ రాష్ట్ర కో ఆర్డినేటర్ పర్లపల్లి రవీందర్, హుస్నాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బత్తుల శ్రీనివాస్ పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణి చేశారు. అంతరం వారు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం తరువాతనే అన్నివర్గాల పేద ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు. పెన్షన్లు, పక్కా గహాలు, ఉచిత విద్యుత్, 2రూపాయలకు కిలో బియ్యం తదితర పథకాలను వివరించారు. బిసిలకు మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, రాజ్యాధికారంలో భాగస్వామ్యం, రాష్ట్రంలో పేదల వర్గాలకు వేదికైన టిడిపిని బలహీన పరిచి, బీసీలను అణచివేసేందుకు కెసిఆర్ కుట్ర చేశారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికలలో ఆశీర్వదించి, కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు చింతకింది సింగరయ్య, సొరుపాక రాజు, సీనియర్ నాయకులు తోకల శ్రీనివాస్, నాయకులు కోమాకుల శ్రీనివాస్, చిరంజీవి, జంపాల కుమార్, గొడిశాల కుమార్,సంపత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆటిట్యూడ్ విద్యార్థినికి మూడవ ర్యాంక్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

జిల్లాస్థాయి సీనియర్ అబాకస్ ఎగ్జాంలో అల్టిటుడ్ 5వ తరగతి విద్యార్థిని ఎం దీక్షిత మూడవ ర్యాంక్, స్టార్ జూనియర్ల విభాగంలో 2వ తరగతి విద్యార్థి టీ.భాస్కరరావుకన్సోలేషన్ ప్రైజ్ సాధించారని పాఠశాల డైరెక్టర్ పుస్కురీ కార్తీక్ రావు తెలిపారు. ఆదివారం విద్యార్థులును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుంకేనపల్లి ప్రవీణ్ ,వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి పాల్గొన్నారు.

ఆలయానికి పీటల బహూకరణ

నవతెలంగాణ- పరకాల

పట్టణానికి చెందిన గోవిందా సరిత -కుమార్ దంపతులు ఆదివారం భవాని కుంకుమేశ్వర ఆలయానికి పీటల బహూకరణను ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనునిత్యం ఆలయ సేవలో ఉంటూ ఆలయ సన్నిధికి పీటల బహూకరణ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీటల బహూకరణ దాతల కుమారులు సంతోష్ కుమార్, ప్రవీణ్ కుమార్ ,బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కెసిఆర్ ప్రభుత్వం మహిళ అభివృద్ధికి కృషి చేస్తుందని బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ అన్నారు. మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా హనుమకొండ ప్రాంతం పదో డివిజన్ మచిలీబజార్లో పార్టీ కార్యాలయంలో ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలను శాలువలతో సత్కరించారు. కేసిఆర్ ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సహించేందుకు ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డివిజన్ అధ్యక్షుడు ఖలీల్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు వైనాల ప్రమీల, శ్యామల, సుధాకర్, రామ కష్ణ, హరికష్ణ, రాము, అసిల్, రాజు, రజియా, సుజాత, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

హమాలి వెల్ఫేర్ బోర్డు కోసం ఉద్యమించాలి

ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల మంది హమాలి కార్మికులు ఉన్నారని వీరి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని హమాలి కార్మికులు ఐక్యంగా వెల్ఫేర్ బోర్డు సాధన కోసం ఉద్యమించాలని ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం అపరాధపు రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా వంగూరు రాములు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు. హమాలి కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని, అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు భవన నిర్మాణ కార్మికుల వలే హమాలి కార్మికులకు కూడా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కేరళ రాష్ట్రంలో హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఉందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే కేరళలో హమాలి కార్మికులకు రూ.16 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ప్రమాద బీమా సౌకర్యం హమాలీలకు లేకపోవడం శోచనీయమన్నారు. ఈనెల 20వ తేదీన తాసిల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపట్టాలని, ఈనెల 25వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. హమాలి కార్మికులంతా పాల్గొనాలని కోరారు హఅమాలి కార్మికులకు ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, 50 ఏళ్ల దాటిన కార్మికులకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు సాధన కోసం ఏప్రిల్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా జీపు జాత నిర్వహిస్తామని ప్రభుత్వం స్పందించకుంటే ఏప్రిల్ 27న చలో హైదరాబాద్ వేలాది మందితో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ హమాలి యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల సోమన్న యూనియన్ జిల్లా నాయకులు అన్నెబోయిన రాజు, కడారి ఆంజనేయులు, ఎం రాజు ,బాల నరసయ్య, బాలయ్య ,ఎండి నసీబ్ ,ఏ రాజు తదితరులు పాల్గొన్నారు

మార్చి 17న సీపీఐ(ఎం) బహిరంగ సభ

జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి పిలుపు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాద భావజాలాన్ని ఎండగట్టడానికి మార్చి 17 నుండి మార్చి 28 వరకు జన చైతన్య యాత్ర రాష్ట్ర వ్యాపితంగా మూడు రూట్లలో బస్సు యాత్రలు జరుగుతున్నాయని, 17న ఉదయం 8-30 గంటలకు హనుమకొండ లోని హయగ్రీవాచారి గ్రౌండ్లో బస్సు యాత్ర రాక సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ రాంనగర్ లోని జిల్లా కార్యాలయంలో బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం 2022 నాటికి ఇండ్లు లేని ప్రతి పేదవాడికి పక్క ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ అమలుకు నోచుకోలేదన్నారు హనుమకొండ మహా నగరంలో ఇండ్లు లేని నిరుపేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు అన్యాక్రాంతమౌతున్న ప్రభుత్వ భూములను రక్షించి పేదలను సమీకరించి ఇంటి స్థలాల పోరాటం నిర్వహిస్తున్నామన్నారు. వారికి తక్షణమే పట్టాలిచ్చి, పక్క గహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదపి. దేశ సంపదను తన ఆప్తుడైన అదానికి కట్టపెడుతూ పేద ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. 17న బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, వాంకుడోతు వీరన్న, రాగుల రమేష్, గొడుగు వెంకట్, జి.రాములు, మంద సంపత్, కాడబోయిన లింగయ్య, కంచర్ల కుమార్, తదితనేలే పాల్గొన్నారు.

కంటికి రెప్పలా కాపాడుకుంటా : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-ఆత్మకూర్

బీఆర్ఎస్ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన, ఆర్థికంగా ఆదుకుంటానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రేవూరి ప్రవీణ్ రెడ్డి,రేవూరి దేవేందర్ రెడ్డి,తండ్రి గారైన రేవూరి పాపిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చల్లా ఆత్మకూరు చేరుకొని పాపిరెడ్డి చిత్ర పటానికి పూల మల వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను వర్డ్ మెంబర్ రేవూరి ప్రవీణ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దుంపలపల్లి బుచ్చిరెడ్డి,వంగాల భగవాన్ రెడ్డి,ఎన్కతాళ్ళ రవీందర్,మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవ రెడ్డి,వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు భాషాబోయిన పైడి, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



నియోజకవర్గ ప్రజలు పాడిపంటలు, సుఖ సంతోషాలతో అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నతంగా ఉండాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని చౌళ్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న హనుమాన్, పోచమ్మ, నవగ్రహ, దుర్గామాత విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలలో దేవాలయాలను అబివృద్ధి చేసుకుంటేనే ప్రజలు అన్ని రంగాలలో రాణిస్తారని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించి జ్ఞాపికను అందించారు. ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర నాయకులు బొమ్మగాని భాగ్యరవి గౌడ్, సర్పంచ్ కంచ రవికుమార్,ఉపసర్పంచ్ పూజారి స్వప్న రాజకుమార్,బిఆర్ఎస్ నాయకులు మోరే మహేందర్, డైరెక్టర్ గట్టు వేణు, తదితరులు పాల్గొన్నారు.

బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

నవతెలంగాణ-సంగెం

కార్యకర్తలందరికీ బీమా కల్పించి వారి కుటుంబాల్లో బీఆర్ఎస్ భరోసా నింపిందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన సొరం స్వామి ఇటీవల పాము కాటుతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించగా ఆదివారం ఉదయం స్వామి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే హనుమకొండలోని వారి నివాసంలో రూ.2 లక్షల పార్టీ భీమా చెక్కును అందజేశారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు,జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పూలు సాగర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సవరం సంపత్,యూత్ నాయకులు భరత్ రెడ్డి, వరకాల రవి,మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాటినం జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 75 సంవత్సరాల ప్లాటినం జూబ్లీ వేడుకల్లో ఆదివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. 75 సంవత్సరాల పాత భవనాన్ని తీసివేసి దాదాపు 85 లక్షల రూపాయలతో నూతన 12 అదనపు తరగతులను నిర్మించడం జరిగిందన్నారు. మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం 60 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. దాదాపు 100 నుండి పూర్వ విదార్థులు రక్తదానం చేసిన వారికి నా అభినందనలు తెలిపారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న అల్యూమిని ప్రెసిడెంట్ గాదె దయాకర్ ఇతర ఆహ్వాన కమిటీ,పూర్వ విద్యార్థులందరినీ అభినందించారు. ధర్మారం పాఠశాలలో దాదాపు 25 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయులుగా సేవలందించిన నర్సింహరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా పాఠశాల భవనం పోతుందని అదనపు తరగతులు తప్పకుండా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దు తుందన్నారు. కార్పొరేటర్ సుంకరి మనిషాశివ, 17 వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు,మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య,ప్లాటినం జూబ్లీ నిర్వహణ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటా

మండల కేంద్రంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన రావుల సారంగపాణి, మెట్టుపల్లి స్వామి,మాజీ ఉపసర్పంచ్ మాదినేని శ్రీనివాస్ కుటుంబాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. సర్పంచ్ గుండేటి బాబు, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి, జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్య పై చర్యలు తీసుకోవాలి : ఐద్వా

నవతెలంగాణ-జనగామ



మహిళా సర్పంచిపై లైంగిక వేధింపులకు పాల్పడిన స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పై చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈ అహల్య డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు నిరసన తెలసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అహల్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఎమ్మెల్యే పదవిలో ఉన్న రాజయ్య జానకిపురం సర్పంచ్ నవ్యను లైంగికంగా వేధింపులకు గురిచేయడం దుర్మా ర్గమన్నారు. మహిళా సర్పంచ్ నవ్య మీడియాతో బహిరంగంగా ఎమ్మెల్యే రాజయ్య తన అనుచరులు మరో తోటి మహిళను ఎమ్మెల్యే కోర్క తీర్చమని మధ్య వర్తిత్వం వహించడం హేయమైన దన్నారు. సర్పంచ్ నవ్య బహిరంగంగా మీడియాతో చెప్పడం చూస్తుంటే రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదన్నారు. గతంలో కూడా ఎమ్మెల్యే రాజయ్య పై అనేక ఆరోపణలు వచ్చాయని మహిళల పట్ల నోరు జారి మీడియాలో సంచలనం సష్టించిన ప్రభుత్వం చట్టం ఎమ్మెల్యే పై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా చట్టపరంగా కేసు నమోదు చేసి ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని కమిటీ సభ్యులు చంద్ర కళ ఎర్ర రజిత సంపత్ విజయ బి మంజుల జి స్వప్న పాల్గొన్నారు

మహిళా దినోత్సవ వారోత్సవాలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

జన అధికార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఐఏఎస్ పరికిపండ్ల నరహరి ముఖ్యఅతిథిగా హజరైయ్యారు. హనంకొండ జిల్లా జేఏసీ అధ్యక్షురాలు న్యూ లయోలా హై స్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి సుప్రజకు స్టార్ మహిళ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. న్యూ లయోలా యాజమాన్యం , మహిళా ఉపాధ్యాయులు సునీతా దేవి, సౌజన్య, నాగలక్ష్మి, పీసరి ప్రసన్న, అమ్రిన్, మాధవి, గౌసియా, ప్రసన్న, స్వప్న, కే స్వప్న ,సమీనా, శిరీష లను ఉత్తమ మహిళా అవార్డులతో సత్కరించారు. వీరందరికీ నరహరి, పద్మజ అవార్డులను బహుకరించడం జరిగింది. స్కూల్ యాజమాన్యం తాడిశెట్టి క్రాంతి కుమార్ , కార్తిక్ వారిని అభినందించారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సంగెం

గీసుగొండ మండలం చంద్రయ్యపల్లి గ్రామంలో రోటరీ క్లబ్ వరంగల్, గ్రామ వికాస్ కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకున్న గ్రామంలోకుట్టు శిక్షణ కేంద్రం(రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ వరంగల్ సౌజన్యంతో) ఏర్పాటు చేసి ప్రారంభించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు దీకొండ నరసింహారావు, కార్యదర్శి అనంతుల కుమారస్వామి,కన్వీనర్ మామిడాల సుధాకర్, అసిస్టెంట్ గవర్నర్ రామగిరి రవీందర్, సభ్యులు విజయలక్ష్మి, శోభ,సర్పంచ్ ఆకుల స్రవంతి,రుద్ర ప్రసాద్ కార్యక్రమ సమన్వయకర్త కర్ణకంటి రాంమూర్తి, ఉప సర్పంచ్ వేణు,నాయకులు దామోదర్,రవి,ఆదిరెడ్డి,మల్లేష్,దివ్య, మహాదేవి తదితరులు పాల్గొన్నారు.

సహకార భారతి పరపతి సంఘ సమావేశం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

దేశంలో నే ఎన్జీవో సహకారంతో ఎలాంటి ప్రతిఫలాలు లేకుండా మ్యాక్స్ పరపతి సంఘం నడుస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ లోని ఏబీవిపి భవన్ లో మ్యాక్స్ పరపతి సంఘాల పాలక వర్గ సభ్యుల కార్యశాల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ సంస్థ 55 రకాల సేవలు అందిస్తూ దేశ వ్యాప్తంగా 700 జిల్లాలలో సహకార రంగంలో యాక్టివ్ గా పనిచేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా మా సేవలను గుర్తించి సహకార రంగానికి ఒక కేంద్ర మంత్రిని కూడా కేటాయించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, బాబు, సరళ దేవి, కుమారస్వామి, కోదండరాం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూర్

అంగరంగ వైభోవంగ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలను గూడెప్పాడ్ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వేదపండితులు కనుల పండుగగా నిర్వహించారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయంలో నేడు వేద పండితులు పర్యవేక్షణలో గ్రామంలోని మహిళలంతా ఎంతో భక్తి భావంతో బోనాలను సమర్పించి,పట్నాలను వేసి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, ఎంపిటిసి బీరం రజనీర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ బీరం శ్రీలత,,రెడ్డి సంఘం అధ్యక్షులు ఐ కె బీరం రాజిరెడ్డి, ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

పూర్వ నాయకుల ఆత్మీయ సమ్మేళనానికి నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

గాంధీభవన్ లో జరిగిన పూర్వ యన్యస్యుఐ, యూత్ కాంగ్రెస్ నేతల ఆత్మీయ సమ్మేళనంలో అలింపూర్ ఎంపిటిసి మొహమ్మద్ మసూద్తోపాటు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, మైనారిటీ నాయకులు నజీర్ పాల్గొన్నారు. డాక్టర్ రవిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి నదీం జావేద్ రోహిత్ చౌదరి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్, టీపిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పాల్గొని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపునకు కష్ట పడాలన్నారు. భవిష్యత్తు లో యన్యస్యుఐ యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

నవతెలంగాణ-కాజీపేట



రక్తదానం చేయడం ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయడంతో సమానమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వడ్డేపల్లి ట్యాంక్బండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వడ్డేపల్లి ట్యాంక్ బండ్ నందు ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినయ్ భాస్కర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎలకంటి రాములు, అసోసియేషన్ అధ్యక్షులు అన్నారపు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కైలాస్ చంద్ అగర్వాల్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

స్టేషన్ఘనపూర్ ఏసీపీ డి రఘుచందర్

నవతెలంగాణ - స్టేషన్ఘన్పూర్



విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని స్టేషన్ ఘనపూర్ ఏసీపీ దురిశెట్టి రఘు చందర్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ఆదివారం ఓయాసిస్ పాఠశాలలో వార్షికోత్సవం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ పి సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, సీఐ రాఘవేందర్, మండల విద్యాధికారి భగవాన్ తో కలిసి మాట్లాడారు. సాంకేతికత ఎంత మంచిదో అంతే చెడు కూడా చేస్తుందన్నారు. అపరిచిత వ్యక్తులపట్ల జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్మార్ట్ ఫోన్లను స్మార్ట్గా ఉపయోగించుకుంటే జీవితం సాఫీగా సాగి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పాఠశాలలో చదువుకుని ఉన్నతంగా ఎదిగి, పలు టాలెంట్ పరీక్షల్లో ఉన్నత ప్రతిభ కనబరిచిన శ్వేదన్ రెడ్డి, దివ్య, హాసిని, అక్షర, రక్షిత్, దేవి, మానస, దినాకర,. మహేశ్ లను, గతేడాది టెన్త్ లో 10/10 సాధించిన సౌమ్య, శ్రీవిద్య విద్యార్థులను సన్మానించారు. ఈకార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాంబవకుల సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేయాలి : భద్రయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి

జాంబవ కుల సంక్షేమ సంఘం బలోపే దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘం అధ్యక్షుడు మచ్చ భద్రయ్య కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయం ఆవరణంలో జాంబవ కుల సంక్షేమ సంఘం రెండవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ... జాంబవ కుల సంఘం ఆర్థికంగా అభివద్ధి సాధించాలంటే ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పిస్తూ సద్వినియోగం చేసుకునే విధంగా చొరవ చూపాలని కోరారు. అనంతరం పలువురు రాజకీయ నాయకులను సభ్యులను శాలువ మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముంజంపల్లి మురళీధర్, చల్లూరి మమత కమలాకర్, దాట్ల శ్రీనివాస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి, డిఎస్పి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్, బీఎస్పీ నాయకులు శ్రీనివాస్, కో ఆప్షన్ నెంబర్ బేతోజు వజ్రామణి బిబి చారి, జాంబవాకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కోడెపాక శంకర్, ఉపాధ్యక్షుడు ఆరేపల్లి రాజం, కార్యదర్శి కలువల రాజమౌళి, కోశాధికారి పుల్లల తిరుపతి, కోడెపాక రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఘన సన్మానం

నవతెలంగాణ-వరంగల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి-సత్యనారాయణ ఆధ్వర్యంలో మహిళా కమ్యూనిటీ హాల్ లో ఆదివారం నేరెళ్ల శోభారాణి, లూయిస్ అందుల పాఠశాల ఆర్గనైజర్ నలివెల కళ్యాణి, గోల్డెన్ కిడ్స్ విద్యాసంస్థలు ప్రిన్సిపాల్ పసుపుల మాధవి ని అదేవిధంగా ఆర్పీ లు వడాల ప్రభ, నవతా, రేణుక, మానస, సుల్తానా, అనురాధ, చందన ,రాణి, ఆశ వర్కర్లు, జ్యోతి, మమత ,నాగమణి, చేనేత కార్మికులు విజయలక్ష్మి, రమ, కావ్య, డివిజన్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కోలా అనసూయ లకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యమంలో బీఆర్ఎస్ నాయకులు కొత్తపెల్లి వినయ్, భాషకారళ్ల హరికష్ణ, లక్కర్స్ మొగిలి, అక్బర్, అజిత్,ఎండీ రహీం, ఆడుపా రాజేష్, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - రాయపర్తి





పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు - ఎర్రబెల్లి ఉష పెళ్లిరోజు వేడుకలను ఆదివారం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తదుపరి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,సర్పంచులు గారె నర్సయ్య, నలామాష సారయ్య, కుక్కల భాస్కర్, బద్రు నాయక్, ఎంపీటీసీలు బిల్లా రాధిక సుభాష్ రెడ్డి, ఐత రాంచందర్, వెంకన్న, నాయకులు మచ్చ లక్ష్మి నారాయణ, కాంచనపల్లి వనజ రాణి, తదితరులు పాల్గొన్నారు

గహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

మండలంలోని ఉకల్ గ్రామ వాసి తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్టక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి స్వగ్రామంలో ఆదివారం నూతన గహప్రవేశం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. పార్టి శ్రేణులు, కార్యకర్తలు మంత్రికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రంగు కుమార్, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్రావు, సర్పంచ్ హరినాథ్, తదితరులు ఉన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





బస్సులో ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య

నవతెలంగాణ తొర్రూరు

తొర్రూరు ఆర్టీసీ డిపోలో ఆగి ఉన్న బస్సులో కండక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం వెలుగు చూసింది. డిపో ఇన్చార్జ్ రజిత తెలిపిన వివరాల ప్రకారం ఆర్టీసి డిపోలో కండక్టర్గా చేస్తున్న మహేందర్ రెడ్డి ఆరోగ్యం బాగాలేదని గత నాలుగు రోజులుగా సెలవులో ఉన్నాడని, ఆదివారం కూడా సెలవులోనే ఉన్నాడని మధ్యాహ్నం సమయంలో డిపో వెనుక భాగంలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద నిలిపి ఉన్న బస్సులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని రజిత వెల్లడించారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం







నవతెలంగాణ-పాలకుర్తి

ఎమ్మెల్సీ కవితపై బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల నాగిరెడ్డితో కలిసి నవీన్ మాట్లాడారు. బిజేపికి రాష్ట్రంలో రోజు రోజుకీ ఆదరణ తగ్గడం తట్టుకోలేక బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నా డని విమర్శించారు. హద్దు మీరి మాట్లాడే ముందు బండి సంజయ్ ఇంట్లో మహిళలు ఉన్న విషయం మర్చిపోవద్దన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సష్టించడమే బండి సంజయ్కి ఉన్న పని అన్నారు. బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే తెలంగాణలో తిరగనివ్వమని హెచ్చరించారు. జిల్లా ఫ్లోర్ లీడర్ పుష్కురి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ వీరమనేని యాకాంతరావు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు మాధవి పాల్గొన్నారు.

రాయపర్తి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బీజేపీ నేత బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదని మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ అన్నారు. ఆదివారం బండి సంజయ్ మాటలను ఖండిస్తూ పార్టీ కార్యకర్తలు వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ లక్ష్మి నారాయణ, మహిళా నాయకులు కాంచనపల్లి వనజ రాణి, మండల ఉపాధ్యక్షులు సిరికొండ నవల, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీలు బిల్లా సుభాష్ రెడ్డి, ఐత రాంచందర్, మండల యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్ రెడ్డి, సర్పంచులు నలామాష సారయ్య, కుక్కల భాస్కర్, బద్రు నాయక్, ఎంపీటీసీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ: జాగతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై బీజేపీ నేత బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా నడికూడ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

పర్వతగిరి : పర్వతగిరి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షతన ఆదివారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బండి సంజయ్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంజయ్ వ్యాఖ్యలు మహిళల పట్ల బీజేపీ వైఖరిని తేటతెల్లం చేస్తున్నాయన్నారు. సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, జడ్పీ కో ఆప్షన్ ఎండి సర్వర్, ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, ఉప సర్పంచ్ రంగు జనార్దన్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగల విజయ, మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్కుమార్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివద్ధిని చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం కేసులతో బీఆర్ఎస్ నాయకులను వేధింపులకు గురి చేస్తోందని మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవితపై సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, సలిదండి సుధాకర్, మండల మహిళా సెల్ అధ్యక్షురాలు బొమ్మినేని రజిత, బోనగిరి లింగమూర్తి, రెడ్డబోయిన గంగాధర్, అనపురం రవి, సుంకరి అంజయ్య, జాటోత్ వెంకన్న పాల్గొన్నారు.

తొర్రూరు : బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం తొర్రూర్ బస్టాండ్ సెంటర్లో బీఆర్ఎస్ శ్రేణులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుమర్తి శాంత, మండల మహిళా పార్టీ అధ్యక్షురాలు ఎస్కే రేష్మ, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు గుగులోతు యశోద మాట్లాడారు. మున్సిపల్ కౌన్సిలర్లు తూర్పాటి సంగీత ,కర్నే నాగజ్యోతి, సర్పంచ్ బానోత్ యాకమ్మ, ఎంపీటీసీ పల్లె దేవమ్మ, మాదుగుల పూలమ్మ, తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, బిందు శ్రీనివాస్ ,ఎంపీపీ అంజయ్య ,జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్, కో ఆప్షన్ సభ్యులు అంకుస్,కౌన్సిలర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకుంటాం

ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్‌లి
నిఖార్సయిన కమ్యూనిస్టు ప్రశాంత్‌లి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు
టి స్కైలాబ్ బాబు





నవతెలంగాణ-మహబూబాబాద్

జాతీయ కబడ్డీ క్రీడాకారుడు సీపీఐ(ఎం) సీనియర్ సభ్యులు తుడుం ప్రశాంత్(45) అకాల మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం కురవి మండలం నేరడ గ్రామంలో అమరవీరుడు తుడుం ప్రశాంత్ సంస్మరణ సభ సీపీఎం గ్రామ కార్యదర్శి జంగం ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన సతీమణి సుజాత పిల్లలను ఓదార్చారు. ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు సంక్షేమ పథకాల్లో ప్రథమ ప్రాధాన్యతనిచ్చి దిక్కుతోచని కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వ నుంచి ఆదుకుంటామని హామీ ఇచ్చారు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ తుది శ్వాస వరకు కమ్యూనిస్టు సభ్యుడిగా పీడిత ప్రజల పక్షాన నికరంగా నిలబడ్డ ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. కులాల కతీతంగా కమ్యూనిస్టు ఉద్యమం నేరడ గ్రామంలో అన్నదమ్ముల మాదిరిగా కలిసిమెలిసి పెరిగిందన్నారు ప్రశాంత్ ఆశయ సాధనలో నేటి యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మలేడి కోటయ్య ,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి డి రామ్మూర్తి మండల నాయకులు షేక్ మల్సూర్ చలగొల్ల మల్లయ్యమాజీ ఎంపీటీసీ కడియం సత్యం కొండ బత్తుల వెంకన్న దుస్స వెంకన్న జక్కుల మల్లయ్య పాటు టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బజ్జీర్ పిచ్చిరెడ్డి తోట లాలయ్య గుగులోత్ రవి దొడ్డ గోవర్ధన్ రెడ్డి గ్రామ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లెపాక మధు, వివిధ ప్రజా సంఘాల నాయకులు దైద భద్రయ్య పోలేపాక వెంకన్న గంగుల శ్రీనివాస్, మడ్డి సత్యమూర్తి పోలేపాక ఎల్లయ్య షేక్ రజియా ప్రశాంత్ సతీమణి సుజాత పిల్లలు పాల్గొన్నారు.



ప్రజా చైతన్య యాత్ర విజయవంతం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గునిగంటి మోహన్

నవతెలంగాణ - చిన్నగూడూరు

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మార్చి 17న జిల్లాలో జరిగే జాత బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గునిగంటి మోహన్ అన్నారు. ఆదివారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో కందుకూరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన గ్రామ శాఖ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలను చైతన్యవంతులుగా చేయడమే ఈ జాత ముఖ్య ఉద్దేశం అన్నారు. జాత రథసారధిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్, అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, మహిళా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, రంగారెడ్డి హాజరవుతారని తెలిపారు. 17న వరంగల్లో జాత ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు మేధావులు, ప్రజాతంత్ర వాదులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లయ్య, జక్కుల లింగయ్య, వీరన్న, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ఏజెఎం యూనియన్ బిల్డింగ్ స్థానంలో కార్మిక భవనం నిర్మించాలి

న్యూ డెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి అరెల్లి క్రిష్ణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆజం జాహి మిల్లు వర్కర్స్ యూనియన్ బిల్డింగ్ స్థానంలో కార్మిక భవనం నిర్మించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి ఆరెల్లి కష్ణ డిమాండ్ చేశారు. కిలా వరంగల్ మధ్య కోటలో ఆదివారం జరిగిన భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) రెండవ నగర మహాసభలో ఆరెల్లి కష్ణ మాట్లాడుతూ ఏడు దశాబ్దాలకుపైగా అజంజాహి కార్మికులకు యూనియన్ ఆఫీసుగా ఉన్న బిల్డింగ్స్ స్థలాన్ని కొంతమంది నకిలీ పత్రాలు సష్టించి నగరంలోని బడా వ్యాపారికి అమ్మడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కార్మికుల కష్టార్జితంతో సంపాదించుకున్న ఈస్థలాన్ని రిజిస్ట్రేషన్ రద్దుచేసి కార్మిక వర్గ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా కార్మిక భవనం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక చట్టాలను కుదించి కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇందుకు మినహాయింపు కాదన్నారు. అనేక ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న డైలీ వేజెస్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ప్రకటించిన కెసిఆర్ నేటికీ అమలు చేయలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, డైలీ వేజెస్ కార్మికులందరికీ నెలకు రూ. 20వేల జీతం ఇవ్వాలని వారికి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంగుల దయాకర్, నున్నా అప్పారావు నాయకులు రాచర్ల బాలరాజు, ఏలియా, రాజు, ప్రభాకర్, పుష్ప, ఇనుముల కష్ణ, ప్రభాకర్, సదానందం, సాంబయ్య, విమల పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక :

మహాసభ అనంతరం గ్రేటర్ వరంగల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జన్నారపు రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా బన్న నర్సింగం తోపాటు మరో ఏడుగురుని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కొండూరు ఆలయ ఉత్సవాలకు బిల్లా విరాళం

నవతెలంగాణ - రాయపర్తి

కొండూరు గ్రామంలోని చారిత్రక శ్రీ సిద్దేశ్వర స్వామి, ధ్వజస్తంభం, బంగారు మైసమ్మ, జంట నాగుల పున: ప్రతిష్ఠ, కుంభాభిషేక, రజతోత్సవ వేడుకలకు ఆదివారం పిఏసీఎస్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి రావడంతో వేద పండితులు పరాశరం కిరణ్ కుమార్ చార్యులు, ఆరుట్ల రామకష్ణ చార్యులు గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో బిల్లా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఉత్సవాలకు రూ. 50.116లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు వీరమనేని సత్యనారాయణ రావు, కరిమెళ్ళ సోమేశ్వర్ రావు, పులి సోమయ్య, వల్లపు వెంకన్న, నేరెల్లి రాములు, ఆవుల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీమా చెక్కులు అందజేత : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

రెండు కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రమాద బీమా పథకం క్రింద చెక్కుల పంపిణీ చేసినట్టు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. పార్టీ సభ్యత్వం కలిగి గత ఏడాది వివిధ కారణాల వల్ల ప్రమాదంలో మరణించిన తొర్రూరు మండలం కేంద్రానికి చెందిన,మంగలపెల్లి రవి ,చికటాయ పాలెం గ్రామానికి చెందిన వెల్పుగొండ బుచ్చి వీరయ్య కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్, ఎంపిపి అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ రామ చంద్రయ్య, బిందు శ్రీనివాస్ మాజీ ఎంపిపి శంకర్, మండల కో ఆప్షన్ అంకూస్, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉక్కు పరిశ్రమనే ఏర్పాటు చేయాలి

సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్

నవతెలంగాణ-బయ్యారం

విభజన హామీ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉక్కు పరిశ్రమనే బయ్యారంలో ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని విభజన చట్టం ద్వారా యిచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని, దీనిని సాకుగా చూపి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కును ప్రయివేటు కంపెనీ జిందాల్కు కట్టబెట్టటానికి కుట్ర చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రయివేటు ఉక్కు పరిశ్రమ పెట్టటం వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండబోదని, ఏజెన్సీ షెడ్యూల్డ్ ఏరియాలో ప్రయివేటు కంపెనీ ఎలా పరిశ్రమ పెడుతుందని ప్రశ్నించారు. వాళ్ళ బయట ఏర్పాటు చేసుకొనే పరిశ్రమ కోసం ఇక్కడి ఖనిజాన్ని కేటాయించటం వలన ప్రజలకు కలిగే ఉపయోగమేమీ లేదన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ లాంటి పథకాలకు లక్షల కోట్లు ఖర్చు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం 30వేల కోట్లతో బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయలేదా? అని ఆయన ప్రశ్నించారు. అత్యంత లాభాలు ఆర్జించి ప్రభుత్వ రెవెన్యూను పెంచే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా జిందాల్ కంపెనీకి యివ్వచూడటంలో అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమ పెట్టటానికి ముందుకు రాకపోతే రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని సాకుగా చూపి ప్రయివేటు కంపెనీలకు కట్టబెడితే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. ప్రభుత్వ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, సేవాలాల్ రైతు సేన జిల్లా నాయకులు లక్ష్మ నాయక్, హచ్చ్య నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



'అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలి'

నవతెలంగాణ -నర్సంపేట

ప్రభుత్వ నిబంధనలు పాటించని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయంలో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్త డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యంపై విచారణ చేపట్టాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను వేధింపుల గురిచేస్తున్నారని ఆరోపించారు. ఫీజు చెల్లించని విద్యార్థులను తరగతి గదుల్లో నిలబెట్టి పరీక్షలకు అనుమతి ఇవ్వకుండా విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతుల గదులు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా పోయాయని , విద్యార్థుల క్రీడాస్థలం అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయలేదన్నారు. జిల్లా శాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు కార్యక్రమంలో దినేష్, రాకేష్ ,రోషన్, ప్రశాంత తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ -గార్ల

అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేసుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాధితులకు సియం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని సర్పంచ్ భూక్య మోతీలాల్ అన్నారు.మండలంలోని పాత పోచారం గ్రామానికి చెందిన అల్లం సావిత్రమ్మ, అల్లం వెంకటేశ్వర్లు లు ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా సావిత్రమ్మ కు 32 వేలు, వెంకటేశ్వర్లు కు 22 వేల రూపాయలు సియం రిలీఫ్ ఫండ్ చెక్కు లను ఆదివారం బాధిత కుటుంబాలకు సర్పంచ్ మోతీలాల్ చేతుల మీదుగా అందించారు. ఉప సర్పంచ్ లింగాల భాస్కరరావు, నాయకులు ఎల్.ఉమేష్,పి.వెంకటేశ్వర్లు,గ్రామస్థులు బాబు,శ్రీను, అశోక్ తదితరులు ఉన్నారు.



పూమ్యతండా బిటి రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రం నుండి పూమ్యతండా మీదుగా సీతంపేట క్రాస్ రోడ్డు వరకు నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులను ఆదివారం సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ ప్రారంభించారు.పంచాయతీ రాజ్ శాఖ నిధులు 3.13 కోట్ల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా మంజూరు చేసిన నిధులతో పూమ్యతండా, శేరిపురం, చౌటి తండా, మర్రిగూడెం, అంకన్నగూడెం మీదుగా సీతంపేట ఆర్ అండ్ బి రోడ్డు వరకు ప్రజల రవాణా సౌకర్యం మెరుగు పరచడానికి నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ స్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు భూక్య మోతీలాల్, శేరిపురం సర్పంచ్ డి.సక్రు,నాయకులు మీగడ శ్రీనివాస్, నూనావత్ నరసింహ,రాంజీ, జి.గణేష్,సురేష్,కె.శ్రీనివాస్,లచ్చు తదితరులు ఉన్నారు.



పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌పంపిణీ..

నవతెలంగాణ-మహబూబాద్

సేవ్ ది గర్ల్ చైల్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో నవాబ్ శివకుమార్ గౌడ్(ఎస్పీ చంచల్ గూడ సంట్రల్ జైల్ హైదరాబాద్) ద్వారా గ్రూప్-4 మెటీరియల్స్ ను కంబాలపల్లి సర్పంచ్ సంద వీరన్న, టీచర్(సామాజిక అధ్యాయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు) పార్నంది రామయ్య, రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు వెంకట నారాయణ ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం రామయ్య మాట్లాడుతూ... మెరుగైన సమాజం కోసం మహళలను గౌరవిద్దాం అన్నారు. మహిళల పట్ల మన ఆలోచన దక్పథం మారాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అలువాల యాదగిరి, పబ్బోజు బ్రహ్మాచారి, అజారోద్దిన్, దసరోజు వెంకట నారాయణ పాల్గొన్నారు.



అన్ని రంగాల్లో అభివృద్ధి : సర్పంచ్ శారద


నవతెలంగాణ-నెల్లికుదురు

తార్ సింగ్ బావి హనుమాన్ తండా గ్రామపంచాయతీని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని సర్పంచ్ గుగులోతు శారదహనుమాన్‌నాయక్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఆ గ్రామపంచాయతీ పరిధి ఔసలీ తండా నుండి ఎస్సారెస్పీ కాల వరకు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ భూక్య బాలాజీ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివద్ధిపరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. గ్రామస్తులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగని వెంకన్న వార్డు సభ్యులు ఎం ఈశ్వర్ టి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- కాశిబుగ్గ

ప్రభుత్వ , చెరువు శిఖం భూములను అధికార బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేస్తున్నారని బిజెపి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్ ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల భూ ఆక్రమణలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నగరంలోని చింతల్ బ్రిడ్జి నుండి బిజెపి శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కిల వరంగల్ మండలంలోని చింతల్, జాన్ పాక ప్రాంతాలలో సర్వేనెంబర్ 462 లో గల దాదాపు 24 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు కబ్జా చేశారని అన్నారు. ధరణి అనే పోర్టల్ తెచ్చి రెవెన్యూ వ్యవస్థను కనుమరుగు చేసి, టిఆర్ఎస్ నాయకులే వీఆర్వోలుగా చలామణి అవుతూ భూకబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో చింతల్ ప్రాంతాన్ని దత్తత తీసుకుంటానన్న ప్రస్తుత ఎమ్మెల్యే నరేందర్ భూ కబ్జాలు చేయడానికేనా అని ప్రశ్నించారు. నాయకులు ఆడేపు మధుసూదన్, దుస్స శ్రీధర్, బంక రాజ్ కుమార్, అంబటి అనిల్, కొండ మహేష్, జోగు రాజేంద్ర ప్రసాద్, రమేష్, చంద్రమోహన్, కోటి, రాజు, మధు, ఉమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వ్యాపారస్తులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మట్టేవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వ్యాపరస్తులతో మహేశ్వర గార్డెన్స్ లో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యాపారస్థుల సమస్యలను ఒక్కొకరిని అడిగి తెలుసుకున్నారు . తదనంతరం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వ్యాపరస్తుల సమస్యల పరిష్కారానికి తానెప్పుడూ కట్టుబడి ఉన్నానని వ్యాపారస్తులు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని పరిష్కార మార్గం చూపుతానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ట్రాఫిక్, పార్కింగ్ సమస్య అధికంగా ఉన్నట్టు వ్యాపరస్తులు తెలిపారని అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి,చింతాకుల సునీల్,బాలిన సురేష్ టి రమేష్ బాబు,దుబ్బ శ్రీనివాస్,ట్రాఫిక్ సిఐ పాల్గొన్నారు.



వాహనాల టైర్ల దొంగల ముఠా అరెస్టు

పరకాల ఎసిపి శివరామయ్య

నవతెలంగాణ-ఆత్మకూర్

వరంగల్ ములుగు రోడ్డు నుండి ములుగు జిల్లా జాతీయ రహదారి పై నిలిపిన వాహనాల టైర్లను దొంగలిస్తున్న ఆరుగురు ముఠా సభ్యులను పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా వాహనాల టైర్లను దొంగలిస్తున్న వారిని పట్టుకున్నారు. పరకాల ఎసిపి జూపల్లి శివరామయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామ శివారులో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద పార్క్ చేసిన టిప్పర్ నాలుగు టైర్లను,కాటమయ్య గుడి సమీపంలో పార్క్ చేసిన టిప్పర్ రెండు టైర్లను దొంగలిస్తుండగా పెట్రోలింగ్ చేసున్న పోలీసులు ముగ్గురిని పట్టుకున్నారని అన్నారు. వారిని విచారించగా మొత్తం ఆరుగురితో కలిసి ముఠాగా ఏర్పడ్డామని తెలిపారు. ములుగు జిల్లా మల్లంపెల్లి గ్రామంలో ఆరు టైర్లను పస్రా గ్రామంలో టైర్లకొట్టు షాపు ముందు ఆగి ఉన్న లారీ పదహారు టైర్లను ఐనవోలు మండలం పంథిని శివారులో అల్యూమినియం కండక్టర్స్‌లు దొంగిలించారు. నిందితులు మణుగూరు గ్రామస్తులు వలెపు వెంకటేశ్వర్లు, మక్కల్లా ఐలయ్య, మక్కల్లా కుమార్, తమ్మనపుడి సత్యనారాయణ, వలెపు వెంకన్న, వీరివద్ద టైర్లను కొనుగోలు చేసిన విజయవాడ కి చెందిన షేక్ ఖాజా లను గుర్తించారు. ఇందులోని ముగ్గురు నిందితులు వలెపు వెంకటేశ్వర్లు, మక్కల్లా ఐలయ్య షేక్ ఖాజాలని పట్టుకున్నారు. మిగిలిన 3గురు పరారీలో ఉన్నారాని పరకాల ఏసీసీ శివరామయ్య తెలిపారు. వారి వద్ద నుండి ముప్పై టిప్పర్ల లారీ టైర్లు సుమారు మూడు లక్షల అరవై వేలు విలువ ఉంటుందని అన్నారు. వారు ఉపయోగించిన అశోక లెలాండ్ వాహనాన్ని స్వాధీన పరుచుకొని నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. దొంగలను పట్టుకున్న ఆత్మకూరు సిఐ బండారి కుమార్,ఎస్ఐలు ప్రసాద్, అనిల్ ,పోలీస్ సిబ్బందిని ఏసిపి శివరామయ్య అభినందించారు.